క్లుప్తంగా

నేటి నుంచి విద్యార్థులకు క్రీడా పోటీలు

సీతంపేట: జనజాతీయ గౌరవ దివాస్‌ను పురస్కరించుకుని రాష్ట్ర గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణా సంస్థ ఆదేశాల మేరకు సీతంపేట ఐటీడీఏ పరిధిలో గల పాఠశాలల్లో విద్యార్థులకు శుక్రవారం నుంచి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్టు ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 17న పాఠశాల స్థాయిలో, 18న క్లస్టర్, 20న ఐటీడీఏ స్థాయిలో ఈ పోటీలు నిర్వహిస్తామన్నారు. గెలుపొందిన వారికి ఈ నెల 23న రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ఉంటాయన్నారు. పోటీలకు అవసరమయ్యే ఏర్పాట్లు

కరువు పరిస్థితులు నివేదించాలి

- మండల సర్వసభ్య సమావేశం



మండల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కళావతి

భామిని: మండలంలోని నెలకొన్న వర్షాభావ పరిస్థితుల్లో ఏర్పడిన కరువు నివేదికలను ప్రభుత్వానికి అందజేయాలని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి అన్నారు. మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ తోట శాంతికుమారి అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో పలువురు సభ్యులు వర్షాభావ పరిస్థితుల్లో నెలకొన్న కరువుపై మాట్లాడారు. మండల ప్రత్యేక ఆహ్వానితులు తోట సింహాచలం, వైస్ ఎంపీపీ బి.ధర్మారావు ప్రతిపాదనతో కరువు మండలంగా ప్రకటించాలని సమావేశంలో సభ్యులు తీర్మానించారు. జగనన్న కాలనీల నిర్మాణంపై గృహ నిర్మాణ శాఖ అలసత్వం ప్రదర్శిస్తుందని సభ్యులు ఆరోపించారు. దీనిపై ఎమ్మెల్యే కళావతి స్పందిస్తూ ప్రజాప్రతినిధుల సహకారంతో గృహాల మంజూరు చేపడితే నిర్మాణాల్లో సహకారం ఉంటుందని సూచించారు. మండలంలో 13 లేఅవుట్లలో 328 జగనన్న కాలనీ ఇళ్లు నిర్మాణంలో ఉన్నట్టు ఆ శాఖ ఏఈ చంద్రశేఖరనాయుడు తెలిపారు. సుడా పరిధిలోకి వచ్చినందున గృహాల మంజూరు వేగవంతం కావచ్చన్నారు. జెడ్పీటీసీ బొడ్డేపల్లి చిన్నమ్మి, ఎంపీటీసీలు కొత్తకోట చంద్రశేఖర్, బూస బాలకృష్ణ, పాలక ఉషారాణి, కో ఆప్షన్ సభ్యుడు విశ్వనాధ పట్నాయిక్, సర్పంచ్‌లు జామి ప్రభాకర్, మడపాన కేశవ, తొగరాన శ్రీను, జామి బైరాగి, కొండగొర్రి ఉషారాణి, డైరెక్టర్లు కె.ఆంజనేయులు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

మద్దతు ధరపై అవగాహన

పాలకొండ: రైతులకు ఖరీఫ్ పంట మద్దతు ధర అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఈ మేరకు రైతులకు ఆర్‌బీకేల వారీగా అవగాహన కల్పిస్తుంది. గురువారం మండలంలోని కొండాపురం గ్రామంలో రైతులకు ప్రభుత్వం తీసుకున్న చర్యలు వ్యవసాయ అసిస్టెంట్ పాగిరి నీలిమ వివరించారు. గ్రామంలో ధాన్యం కొనుగోలు బోర్డులను ప్రదర్శించి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర, రైతుల తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ధాన్యం కొనుగోలు, రవాణా, గోనె సంచులు అందించడంపై వివరించారు. కార్యక్రమంలో వీఆర్‌ఓ మేఘన, పలువురు రైతులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు మెరుగుపడాలి



తరగతి గదిలో విద్యార్థులకు ప్రశ్నలు వేస్తున్న పీఓ కల్పనాకుమారి

సీతంపేట: విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగుపడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కల్పనాకుమారి అన్నారు. మండలంలోని మల్లి గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బోధించాలన్నారు. తరగతి గదులకు వెళ్లి పలు సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. సకాలంలో సిలబస్ పూర్తి చేయాలన్నారు. ప్రిన్సిపాల్ వాసుదేవరావు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

అర్హులందరికీ పనులు

సీతానగరం: మండలంలో అర్హులైన ఉపాధి వేతన దారులందరికీ గ్రామసభల్లో తీర్మానం మేరకు గుర్తించిన ప్రాంతాల్లో ఉపాధి పనులు కల్పించనున్నట్టు ఉపాధి హామీ పథకం జేఈ కృష్ణ తెలియజేశారు. ఈ మేరకు గురువారం ఆయన అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో టెక్నికల్ సహాయకులు, క్షేత్ర సహాయకులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జేఈ కృష్ణ మాట్లాడుతూ ఇటీవల గ్రామాల్లో ఉపాధి పనులు చేయడానికి, పనులు కల్పించడానికి ప్రజాభిప్రాయం తెలుసుకునేందుకు గ్రామసభలు నిర్వహించినట్టు తెలిపారు. గ్రామసభల్లో తీర్మానం మేరకు అర్హులైన వారందరికీ పనులు కల్పించడానికి క్షేత్ర సహాయకులు సిద్ధం కావాలని సూచించారు. ఉపాధి హామీ పథకం పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో టెక్నికల్ సహాయకులు, క్షేత్ర సహాయకులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే సంక్షేమ పాలన



పాలకొండ రూరల్: అంపిలి సచివాలయ పరిధిలో సంక్షేమ పథకాల డ్యాష్ బోర్డు అవిష్కరిస్తున్న ఎంపీపీ బొమ్మాళి భాను తదితరులు

పేదల ఆర్థిక ప్రగతే లక్ష్యంగా సంక్షేమ పాలన, అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రాకు మళ్లీ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం పలు చోట్ల జరిగింది. కార్యక్రమాల్లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు నాలుగున్నరేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన మేలు, అభివృద్ధి కార్యక్రమాలను సవివరంగా వివరించారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డే ఆంధ్రాకు ఎందుకు సీఎం కావాలో ప్రజలకు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ శ్రేణులు, పలువురు అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



పాలకొండ: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా పాలకొండలో జరిగిన కార్యక్రమంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ తదితరులు



వీరఘట్టం: వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లీలాప్రసాదరావు, ఎంపీపీ వెంకటరమణనాయుడు



సీతంపేట: సోమగండిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ ఆదినారాయణ తదితరులు



భామిని: కోసలిలో సంక్షేమ పథకాల జాబితా ఆవిష్కరిస్తున్న జేసీఎస్ కోఆర్డినేటర్ చంద్రశేఖర్ తదితరులు

ధాన్యం కొనుగోలుపై అవగాహన

పాలకొండ రూరల్: ఆరుగాలం శ్రమించి పంట పండించిన రైతులు తమ దిగుబడులను దళారుల చేతిలో పెట్టి మోసపోవద్దని సర్పంచ్ టి.ఉపేంద్రకుమార్ అన్నారు. లుంబూరు ఆర్‌బీకేలో రైతు అవగాహన సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది ప్రభుత్వం వరి క్వింటాకు రూ.143 ధరను అదనంగా పెంచినట్టు వివరించారు. ఆర్‌బీకేల ద్వారా వరి దిగుబడులు కొనుగోలు సకాలంలో చేపట్టేందుకు తీసుకున్న చర్యలపై అవగాహన కల్పించారు. రబీకి సంబంధించి అందించనున్న సేవలు, అందించదలచిన రాయితీ విత్తనాల వివరాలు, జగనన్న ప్రభుత్వం సమకూరుస్తున్న తోడ్పాటును వివరించారు. రైతులు



లుంబూరు ఆర్‌బీకేలో ధాన్యం కొనుగోలుపై అవగాహన కల్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రభుత్వం అందిస్తున్న సేవలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ పడాల రామచంద్రరావు, గ్రామీణ వ్యవసాయ సహాయకులు అమిత్ పాడీ తదితరులు పాల్గొన్నారు.

'ఏకలవ్య' భవనాల పరిశీలన

భామిని: మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఏకలవ్య మోడల్ స్కూల్ భవనాల పనులు వేగవంతం చేయాలని ఐటీడీఏ పీఓ పి.కల్పనాకుమారి ఆదేశించారు. భామినిలో సుమారు రూ.12 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఏకలవ్య భవనాలను పీఓ గురువారం పరిశీలించారు. ఈ నెలాఖరులోగా పనులు పూర్తి చేసి అప్పగించాలన్నారు. పనుల నాణ్యతా ప్రమాణాలను పరిశీలించారు. ఆయన వెంట డీఈఈ కృష్ణ కుమార్, ఏఈ సత్యనారాయణ ఉన్నారు.



ఏకలవ్య స్కూల్ భవనాలు పరిశీలిస్తున్న పీఓ కల్పనాకుమారి

ఆశ్రమ పాఠశాలను సందర్శించిన ఏపీఓ

సీతంపేట: దోనుబాయి గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను ఐటీడీఏ ఏపీఓ వై.రోసిరెడ్డి గురువారం సందర్శించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల చదువులను పరిశీలించారు. మెనూ సమయంలో విద్యార్థుల భోజనాలు రుచి చూసారు. విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. చదువులో వెనుకబడిన విద్యార్థుల చదువులపై దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కె.సుబ్బారావు పాల్గొన్నారు.



వంటలు పరిశీలిస్తున్న ఏపీఓ రోసిరెడ్డి

డిసెంబర్ 15 నుంచి 'ఆడుదాం ఆంధ్రా'

వీరఘట్టం:

డిసెంబర్ 15 నుంచి మండలంలో జరగనున్న ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ ఆర్.ఆనందరావు కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమన్వయ సమావేశం నిర్వహించారు. గ్రామ స్థాయిలో 15 ఏళ్లు నిండిన యువతీ, యువకుల పేర్లను రిజిస్ట్రేషన్ చేయించాలని కోరారు. సమావేశంలో ఈఓపీఆర్‌డీ ఎంఆర్‌పీనాయుడు,



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ ఆనందరావు

పీడీలు మజ్జి రామకృష్ణ, శిర్లాపు ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సకాలంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

పాలకొండ రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జగనన్న గృహ నిర్మాణాలను లబ్ధిదారులు సకాలంలో పూర్తి చేయాలని గృహ నిర్మాణ శాఖ సహాయ ఇంజినీరు మాధవరావు అన్నారు. మండలంలోని అట్టలి గ్రామంలో ఇళ్ల లబ్ధిదారులతో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గృహ నిర్మాణాలకు సంబంధించి ప్రభుత్వం అందిస్తున్న రాయితీలపై అవగాహన కల్పించారు. సీతంపేట ఐటీడీఏ పీఓ కల్పనాకుమారి సూచనలతో మండల వ్యాప్తంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించడంతో పాటు నిర్మాణాలు సకాలంలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్టు పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కె.దామోదరరావు, కె.సూర్యనారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతున్న హౌసింగ్ ఏఈ మాధవరావు

ప్రయాణికులకు మెరుగైన సేవలు

పాలకొండ రూరల్: ఆర్టీసీ ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించాలని జిల్లా ప్రజా రవాణా అధికారి సుధాకర్ అన్నారు. గురువారం పాలకొండ వచ్చిన ఆయన స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసరాలను పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి వారి సలహాలను సేకరించారు. డిపో మేనేజర్ పి.వెంకటేశ్వరరావు ద్వారా ఇక్కడి ఉద్యోగులు, కేటాయించబడిన డ్యూటీలు, బస్సుల తాజా స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిపోలో గ్యారేజీ, అక్కడి సిబ్బంది, వారి విధులు, రికార్డులు సరిపోల్చారు.

ఘనంగా అయ్యప్పస్వామి తిరువీధి



తిరువీధిని నిర్వహిస్తున్న అయ్యప్పస్వాములు

కురుపాం: మండల కేంద్రంలోని త్రినాధస్వామి ఆలయం సన్నిధిలో అయ్యప్పస్వామి మాల ధరించిన స్వాములంతా గురుస్వామి కె.సూర్యారావు స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామి ప్రతిమలతో గురువారం సాయంత్రం తిరువీధిని ఘనంగా నిర్వహించారు. త్రినాధస్వామి ఆలయ సన్నిధానం నుంచి కురుపాం మెయిన్‌రోడ్డు గుండా మేళ తాళాలతో, భజనలు చేసి అయ్యప్పస్వామి తిరువీధిని నిర్వహించారు. తిరువీధిలో ఆలయ అర్చకులు ప్రభాకర్ పాత్రో, అయ్యప్పస్వాములు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర



వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రలో లబ్ధిదారులకు చెక్కులను అందజేస్తున్న ఎంపీడీఓ

గుమ్మలక్ష్మీపురం: మండలంలోని కేదారిపురం, వంగర గ్రామాల్లో గురువారం వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచార వాహనం ద్వారా గిరిజన ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలైన వంట సిలిండర్లు, పేదలకు గృహాలు, ఆహార భద్రత, సరైన పోషకాహారం వంటి సంక్షేమ పథకాల ప్రయోజనాలు, స్వచ్ఛమైన తాగునీరు, ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకం, ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన, దీనదయాళ్ అంత్యోదయ యోజన, పీఎం విశ్వకర్మ, పీఎం కిసాన్ సమ్మాన్, పోషణ్ అభియాన్, జనధన్ యోజన, జీవన్‌జ్యోతి బీమా యోజన, సురక్ష యోజన, వన్‌ధన్ వికాస్ కేంద్రం తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఎంపీడీఓ ఎస్.సాల్మన్‌రాజు ఏపీజీవీ బ్యాంకు సిబ్బందితో కలిసి పీఎంఈజీపీ ద్వారా రుణాలు పొందిన పలువురు లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

హెచ్‌ఐవీపై అవగాహన అవసరం

కురుపాం: ప్రతీ ఒక్క ట్రాన్స్‌జెండర్ హెచ్‌ఐవీ, సుఖ వ్యాధులపై అవగాహన కలిగి వుండాలని వైడీఓ నెట్‌వర్క్స్ అవుట్‌రీచ్ వర్కర్ ఎ.గీతారాణి అన్నారు. మండల కేంద్రంలో ట్రాన్స్ జెండర్‌లతో హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన ర్యాలీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1వరకు యువత, ట్రాన్స్ జెండర్లకు, ఫిమేల్ సెక్స్ వర్కర్లకు హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కల్పించి అవసరమైన పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా 40మంది ట్రాన్స్ జెండర్లకు హెచ్‌ఐవీ, సుఖ వ్యాధుల పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీలో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లు

బల్లకట్టు వంతెన నిర్మాణానికి రూ.40లక్షలు

- పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ

పాలకొండ: నగర పంచాయతీ పరిధిలోని గటాల డెప్పి వీధి సమీపంలో బల్ల కట్టు నిర్మాణానికి 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.40లక్షలు మంజూరు చేశారు. ఈ మేరకు స్థానిక ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి, ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్ బల్లకట్టు నిర్మాణ పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పట్టణంలోని 13, 14, 15, 16, 17, 18, 19 వార్డులకు సంబంధించిన ప్రజల అవసరం మేరకు ఈ బల్లకట్టు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. పాత వంతెన ఎన్నో ఏళ్లగా శిథిలంగా ఉందని, ఇంతవరకు ఏ ప్రభుత్వం చర్యలు తీసుకోలేదని వివరించారు. ఈ బ్రిడ్జి నిర్మాణంతో దశాబ్దాల నుంచి ప్రజలు పడుతున్న సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో నగర పంచాయతీ కమిషనర్ సర్వేశ్వరరావు, వైస్ చైర్మన్‌లు రౌతు హనుమంతురావు, పల్లా ప్రతాప్, కౌన్సిలర్లు వెలమల మన్మధరావు, కడగల రమణ, కిల్లారి మోహన్, నీలాపు శ్రీనివాసరావు, తుమ్మగుంట శంకరరావు, తూముల లక్ష్మణరావు, దుప్పాడ పాపినాయుడు, బాసూరు కాంతారావు, పల్లా భాను, కొంచాడ అరుణ్‌కుమార్, కోడెం విజయ్‌కుమార్, కోరాడ సూర్యనారాయణ బాబు తదితరులు పాల్గొన్నారు.



వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కళావతి, ఎమ్మెల్సీ విక్రాంత్


ప్రారంభమైన వరి కోతలు

గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీలో వరి కోతలు ప్రారంభమయ్యాయి. మండల పరిధిలో ఈ ఖరీఫ్ సీజన్‌లో 2330.4 హెక్టార్లలో వరి పంటను రైతులు సాగు చేసారు. పంట సాగులో భాగంగా వేసిన తేలికపాటి రకాల విత్తనాలు అందుకు రావటంతో కోతలు చేపడుతున్నారు. కోసిన వరి చేలును ఓ చోటికి చేర్చి నూర్పులు చేపడుతున్నారు. ఇటీవల అల్పపీడనం ప్రభావం వలన వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో కోతకు సిద్ధంగా ఉన్న పంట పొలాల రైతులు ఆందోళన చెందుతున్నారు.



మూలజమ్ములో వరిచేనును కోస్తున్న మహిళలు

నేడు బోడిమెట్ట యాత్ర



వీరఘట్టం సమీపంలో ఉన్న బోడిమెట్ట

వీరఘట్టం: నాగులచవితి సందర్భంగా వీరఘట్టం సమీపంలో అచ్చెపువలస వద్ద ఉన్న బోడిమెట్ట వద్ద శుక్రవారం యాత్ర జరగనుంది. ఏటా ఈ రోజున బోడిమెట్ట అధిరోహించడం ఇక్కడ ఆనవాయితీగా వస్తోంది. మండల నలుమూలల నుంచి మహిళలు, యువకులు, పెద్దలు అందరూ వచ్చి సమీపంలో ఉన్న అచ్చెపువలస గోవిందమ్మ పేరంటాలను దర్శించుకొని, బోడిమెట్టను అధిరోహించడం ఆచారంగా ఉంది. పూర్వం త్రేతా యుగంలో శ్రీరాముడు ఈ కొండపై బస చేసినట్టు పూర్వీకులు చెబుతుంటారు.

కొండ పైభాగంలో ఉన్న కొన్ని గుర్తులను రాముని పాదాలుగా గుర్తించి పూజలు చేస్తారు. శుక్రవారం నాగులచవితి కావడంతో పెద్ద ఎత్తున ఇక్కడ యాత్ర జరగనున్న నేపథ్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తామని ఎస్‌ఐ ఎంవీ రమణ తెలిపారు.

సరస్వతి నిలయాలు గ్రంథాలయాలు



పాలకొండ రూరల్: గ్రంథాలయ ఉద్యమ నాయకుడు అయ్యంకి వెంకటరమణయ్యకు నివాళులు



భామిని: గ్రంథాలయంలో కేరమ్స్ పోటీలు ఆడుతున్న విద్యార్థులు



సీతంపేట: గ్రంథాలయ ఉద్యమ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేస్తున్న విశ్రాంత లైబ్రేరియన్ శ్రీరాములు

పాలకొండ రూరల్: గ్రంథాలయాలు సరస్వతి నిలయాలని శాఖా గ్రంథాలయ అధికారి బి.గణేష్‌బాబు అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా స్థానిక శాఖా గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా గ్రంథాలయ ఉద్యమనాయకులు అయ్యంకి వెంకటరమణయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ ఆవశ్యకతను ఉత్తరాంధ్ర ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ఐక్య వేదిక కన్వీనర్ నూతలపాటి భరత్‌భూషణరావు వివరించారు.

సీతంపేటలో...

సీతంపేట: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం మూడో రోజు గ్రంథాలయ ఉద్యమ నాయకులు అయ్యంకి వెంకటరమణయ్య, ఎస్ఆర్ రంగనాధన్ చిత్రపటాలకు విశ్రాంత లైబ్రేరియన్ శ్రీరాములు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక శాఖా గ్రంథాలయాధికారి బబ్బురు గణేష్, అసిస్టెంట్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భామినిలో...

భామిని: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గ్రంథాలయ ఉద్యమ నాయకుల చిత్రపటాలకు పాఠకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. విజ్ఞానాన్ని పంచే గ్రంథాలయాల ప్రయోజనాలను ప్రిన్సిపాల్ కె.విజయనిర్మల, వైస్ ప్రిన్సిపాల్ బి.సీత వివరించారు. బాక్సింగ్ కోచ్ కె.సోమేష్, పీఈటీ జగదీశ్వరరావుల పర్యవేక్షణలో విద్యార్థులకు కేరమ్స్ పోటీలు నిర్వహించారు. గ్రంథాలయాధికారిణి ఎ.సునీత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.